క్లుప్తంగా

కల్యాణ మండపం నిర్మాణానికి రూ.40 వేలు విరాళం



ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న వెంకటేశ్వర్లు

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీకోదండ రామస్వామి ఆలయానికి అనుబంధంగా చేపట్టిన కల్యాణ మండపం నిర్మాణానికి చాకిరాలకు చెందిన రిటైర్డు ఉపాధ్యాయుడు రాంపల్లి వెంకటేశ్వర్లు, సుజాత దంపతులు రూ.20 వేలు, కోదాడకు చెందిన గోపాల్‌రావు రూ.20 వేల విరాళాన్ని సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భౌరిశెట్టి వెంకటరత్నం, కొండా వెంకన్న, వందనపు దయాకర్, రాంపల్లి సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

విష జ్వరాలను అరికట్టాలి



చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తున్న మాజీ ఎంపీపీ శ్రీనివాస్

హుజూర్‌నగర్ : మండలంలోని బూరుగడ్డలో ప్రబలుతున్న విష జ్వరాలను వైద్యారోగ్య శాఖ అధికారులు అరికట్టాలని మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ కోరారు. విష జ్వరాలతో పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 20 మంది బూరుగడ్డ ప్రజలను ఆయన సోమవారం పరామర్శించారు. చికిత్స పొందుతున్న పనస వీరస్వామి, గంధసిరి గురవయ్య పెరగని గురవయ్య, ప్రార్థనబోయిన పుల్లయ్య, గూడెపు అంజయ్య, అమరవరపు గోపిచంద్, అజయ్‌కుమార్‌లకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న పద్మశాలీలు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో ఇటీవల తల్లిదండ్రులను కోల్పోయి నాయనమ్మ వద్ద ఉంటున్న జోస్నకు పట్టణానికి చెందిన పద్మశాలీలు సోమవారం రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. చిన్నం వీరమల్లు, ముషం సత్యనారాయణ, కొండా లింగారావు, ఉదారి సంధ్యారాణి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ.5 వేల సాయం

పట్టణానికి చెందిన ఓపెన్ ఐస్ సొసైటీ ఆధ్వర్యంలో జోస్నకు రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. సొసైటీ సభ్యులు సులువ శ్రీను, చందు, కృష్ణ, లక్ష్మణ్, బాలరాజు, అంజయ్య, దస్తగిరి, సంపత్, రమేష్ పాల్గొన్నారు.


బిల్లులు విడుదల చేయాలి

గరిడేపల్లి : మధ్యాహ్న భోజన బిల్లులు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు ఎస్‌కే యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గరిడేపల్లి మండల కేంద్రంలో నాగేంద్ర అధ్యక్షతన జరిగిన మధ్యాహ్న భోజన కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వెంకటరమణ, సైదమ్మ, నాగమణి, మంగమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్పందన కళాశాలలో ఒకేషనల్ కోర్సుకు అనుమతి

నేరేడుచర్ల : పట్టణంలోని స్పందన జూనియర్ కళాశాలలో ఒకేషనల్ కోర్స్‌కు అనుమతి లభించినట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ కట్టా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన నేరేడుచర్లలో విలేకరులతో మాట్లాడారు. 2024- 25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ రెగ్యులర్ కోర్స్‌తో పాటు ఒకేషనల్ కోర్స్‌లు ఎంపీహెచ్‌డబ్ల్యూ (పీమేల్), ఎంఎల్‌టీ కోర్సులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి మండలాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని వినతి



ఎమ్మెల్యే పద్మావతికి వినతిపత్రం అందజేస్తున్న వీఆర్‌ఓలు

కోదాడ : తమను ఇతర శాఖల్లోకి పంపడం వల్ల తమ సీనియారిటీ కోల్పోయి తీవ్రంగా నష్టపోతున్నామని, తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని కోరుతూ సోమవారం పలువురు వీఆర్‌ఓలు కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతిని కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం వీఆర్‌ఓలు మాట్లాడుతూ ఇతర డిపార్టుమెంట్‌లోకి వెళితే తమను చిన్నచూపు చూస్తున్నారని, తగిన ప్రాధాన్యత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్‌కే.మౌలానా, జానీపాషా, హుస్సేన్, ముస్తఫా, మందా వెంకటేశ్వర్లు, నాగార్జున, కిరణ్‌కుమార్, నాగేశ్వరరావు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం



కోదాడరూరల్ : కోదాడలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



మఠంపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న నాయకులు



హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డలో విగ్రహానికి పూలమాల వేస్తున్న సుతారి శ్రీనివాసరావు



నడిగూడెం : రత్నవరంలో

మునగాల : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్.రాజశేఖరరెడ్డి రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం వైఎస్సార్ 75వ జయంతి వేడుకల్లో భాగంగా మండలంలోని తాడువాయిలో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు.. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జిల్లేపల్లి శ్రీనివాస్, గ్రామశాఖ నాయకులు వట్యావుల సైదులు, దేవరం సుధీర్‌రెడ్డి, గట్టు ఉపేందర్‌రావు, చిర్రా సైదులు, సొంపంగు గోపి, జిల్లేపల్లి బాలకృష్ణ, కొండమీది గుర్వయ్య, కారింగుల వెంకన్న, కొలిశెట్టి నాగరాజు, జిల్లేపల్లి వెంకటేష్, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

మునగాలలో..

మండల కేంద్రంలో వైఎస్సార్ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసర్ల కోటేశ్వరరావు, ఎలక నరేందర్‌రెడ్డి, నల్లపాటి శ్రీనివాస్, కాసర్ల బోస్, ఎండి.రషీద్, శెట్టి గిరి, గండు అంజయ్య, ఎల్.శ్రీనివాస్, వాసా శ్రీనివాస్, చింతకాయల శ్రీనివాస్, మండవ శ్రీనివాస్‌గౌడ్, చక్కా కిశోర్ పాల్గొన్నారు.

కలకోవలో..

మండలంలోని కలకోవలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు మండవ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : కోదాడ పట్టణంలోని ప్రమీల టవర్ సెంటర్‌లో మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. వైఎస్సార్ ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోయాయన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, ఏర్నేని వెంకటరత్నం బాబు, కందుల కోటేశ్వరరావు, కోళ కోటిరెడ్డి, కర్రి సుబ్బారావు, ఖాజా, మేకపోతుల సత్యనారాయణ, భాస్కర్, ముస్తఫా ఉన్నారు.

శ్రీరంగాపురంలో..

కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో చిత్తలూరి శివయ్య, వెంకట్‌రెడ్డి, సైదా, వనపర్తి రామయ్య, కిరణ్, వెంకటేశ్వర్లు, రాముడు, కరీం, కన్నయ్య ఉన్నారు.

గణపవరంలో..

గణపవరంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇర్ల సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొమరబండలో..

కొమరబండలో మాజీ సర్పంచ్ సంపెట రవిగౌడ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేవపంగు ముత్తయ్య, పాపులు, బాబు, రోశయ్య, చిన్నా, వెంకన్న, ప్రశాంత్, నాగుల్, లింగయ్య ఉన్నారు.

నడిగూడెం : మండలంలోని రత్నవరంలో సోమవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు కన్నెబోయిన రామారావు, యరగాని లింగయ్య, మొలుగూరి గోపయ్య, రామిని వెంకటరెడ్డి, ఎర్ర కోటయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆశయ సాధనకు కృషిచేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ : పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్క నాయకుడు కృషి చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్ సుతారి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డలో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సోమగాని నర్సమ్మ, రాములమ్మ, వెంకటలక్ష్మి, వెంకన్న, వైఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంలో దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలను వైఎస్సార్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ అభిమాన సంఘం జిల్లా నాయకుడు గాదె జయభారత్‌రెడ్డి, మండల నాయకులు కర్నె వెంకన్న, మాజీ సర్పంచ్ స్రవంతి, జార్జిరెడ్డి, థామస్‌రెడ్డి, బాలరెడ్డి, వెంకటరెడ్డి, ఇన్నారెడ్డి, బాలశౌరెడ్డి పాల్గొన్నారు.



కోదాడరూరల్ : శ్రీరంగాపురంలో..



కోదాడరూరల్ : గణపవరంలో..



మునగాల : తాడువాయిలో..



కోదాడరూరల్ : కొమరబండలో..



మునగాలలో..

విధులు బహిష్కరించి న్యాయవాదుల నిరసన



కోదాడరూరల్ : విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు



హుజూర్‌నగర్‌లో..

కోదాడరూరల్ : భద్రాచలంలో న్యాయవాదిని పోలీసులు కొట్టి బేడీలు వేసి కోర్టులో హాజరు పరచడాన్ని కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కె మూర్తి తీవ్రంగా ఖండించారు. సోమవారం కోదాడ కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, న్యాయవాదులపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మేకల వెంకట్రావ్, హనుమంతరావు, నరసింహారావు, రంజాన్ పాషా, వెంకటేశ్వర్లు, ఉదారు శ్రీను, యశ్వంత్, వెంకట్‌రెడ్డి, నరసయ్య, దావీదు, గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్ : భద్రాచలం బార్ అసోసియేషన్ సీనియర్ సభ్యుడు, ప్రముఖ న్యాయవాది కృష్ణప్రసాద్ పట్ల అక్కడి పోలీసులు దురుసుగా ప్రవర్తించి అతనికి బేడీలు వేసి కోర్టుకు తీసుకెళ్లడాన్ని ఖండిస్తూ హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్‌లకు వారు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, సీహెచ్.యాదగిరి, వి.అంజయ్య, కె.సైదులు, నాగేశ్ రాథోడ్, సైదా హుస్సేన్, పి.వీరు, విశ్వనాథం, గోపినాథ్, సురేష్, వెంకటేష్, వెంకటరెడ్డి, రామ లక్ష్మారెడ్డి, యాదగిరి, నాగార్జున, శంకర్, మహేష్, శ్రీను, నాగేశ్వరరావు, రమణారెడ్డి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు ఎలక సైదులు గౌడ్ కుటుంబాన్ని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా సైదులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం సైదులు భార్య అరుణ, కుమారులు అవినాష్, వికాస్‌లతో మాట్లాడి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కుటుంబసభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ, రాజా, ఎలక వెంకటేశ్వర్లు, లక్ష్మి, గోపి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

వెంటేశ్వరరావు మృతి బాధాకరం

కోదాడరూరల్ : పట్టణ పరిధిలోని తమ్మరబండపాలెం మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు మృతి బాధాకరమని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులైన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, కౌన్సిలర్ నరేష్‌లను పరామర్శించారు. వెంకటేశ్వరరావు సర్పంచ్‌గా, ఆలయ చైర్మన్‌గా గ్రామాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు.



మేళ్లచెరువు : అచ్యుతరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

మాజీ ఎంపీటీసీ కుటుంబానికి పరామర్శ

మేళ్లచెరువు : మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ మారిశెట్టి శంభోరాణి భర్త అచ్యుతరావు గుండెపోటుతో మృతి చెందాడు. సోమవారం బాధిత కుటుంబ సభ్యులను కోదాడ ఎమ్మెల్యే ఎస్.పద్మావతిరెడ్డి పరామర్శించారు. అనంతరం అచ్యుతరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, కొట్టె సైదేశ్వరరావు, గోవిందరెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, చందర్‌రావు తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం ఎదుట ఆందోళన



ఐసీడీఎస్ సీడీపీఓకు వినతిపత్రం ఇస్తున్న బీసీ మహిళలు

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రం- 3 ఎదుట సోమవారం గ్రామానికి చెందిన పలువురు బీసీ మహిళలు ఆందోళనకు దిగారు. బీసీ (సి) మహిళలకు కేటాయించిన అంగన్‌వాడీ పోస్టును మరో అంగన్‌వాడీ కేంద్రం ఆయా షేక్ హామీదాకు ప్రమోషన్ ఇచ్చి కేటాయించడాన్ని ఖండిస్తూ అంగన్‌వాడీ కేంద్రం ఎదుట ఆందోళన చేశారు. సమాచారం అందుకున్న ఐసీడీఎస్ సీడీపీఓ పారిజాత, సూపర్‌వైజర్ నర్గీస్ గ్రామానికి చేరుకొని మహిళలకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. ఐసీడీఎస్ ప్రాజెక్టులో ఐదేళ్లుగ ఆయాగా విధులు నిర్వర్తించి ఇంటర్ పూర్తి చేసి, 40 ఏళ్ల వయస్సు లోపు ఉంటే ప్రమోషన్ కల్పించేలా జీఓ ఉందని వివరించారు. అయినా మహిళలు వినకుండా వారితో వాగ్వాదానికి దిగారు. దీంతో బీసీలకు మరో అంగన్‌వాడీ కేంద్రం మంజూరు చేయించే విధంగా కృషిచేస్తానని వారు హామీ ఇచ్చారు. కాగా, అంగన్‌వాడీ కేంద్రాన్ని మంజూరు చేయించాలని మహిళలు ఐసీడీఎస్ సీడీపీఓకు వినతిపత్రం అందజేశారు.

పేదల గుర్తింపునకు సర్వే

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని 243, 244 సర్వే నంబర్‌లో గల ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న వారిలో అర్హులైన పేదలను గుర్తించేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం తహసీల్దార్ సురగి సైదులు సర్వే చేపట్టారు. 2014లో పలువురు అక్కడ గుడిసెలు వేసుకున్నారు. అప్పటి ఎమ్మెల్యే సైదిరెడ్డి, కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్, ప్రస్తుత మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలకు ఇళ్ల స్థలాల కోసం వినతిపత్రాలు కూడా అందజేశారు. ప్రధాన కూడళ్లో దీక్ష చేశారు. అయినప్పటికీ పోలీస్, రెవెన్యూ సిబ్బందితో గుడిసెలను తొలగించారు. 2022లో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో పేదలు తిరిగి గుడిసెలు వేసుకున్నారు. సామాజిక, ఆర్థిక సర్వే చేపట్టి గుడిసెల్లో నివసిస్తున్న వారి వివరాలు నమోదు చేసుకుంటున్నారు. కార్యక్రమంలో ఆర్ఐ నర్సయ్య, సర్వేయర్ గాయత్రి, రెవెన్యూ సిబ్బంది రాజు, సందీప్, కళ్యాణ్, విజయ, పద్మ, ఇందిరా, ప్రసాద్ ఉన్నారు.



పేదల వివరాలు నమోదు చేసుకుంటున్న తహసీల్దార్ సైదులు

స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి

హుజూర్‌నగర్ : స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ కోరారు. అఖిల భారత కిసాన్ సభ పిలుపు మేరకు సోమవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ నాగార్జునరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోలో స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేస్తామని చెప్పినప్పటికీ అమలు చేయడం లేదని తెలిపారు. 14 రకాల పంటలకు ఎమ్మెస్పీని నామమాత్రంగా పెంచిందన్నారు. రైతు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి కనీస మద్దతు ధరను ప్రకటించినప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎల్లావుల రమేష్, పానుగుబాటి వాసుదేవరావు, సోమగాని కృష్ణ, లింగయ్య, మామిడి నరసయ్య, బంటు శ్రీనివాస్, అనంతుల వీరబాబు, కందుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారం



హుజూర్‌నగర్ : మొక్కలు నాటుతున్న ఇన్‌చార్జ్ ప్రిన్స్‌పాల్, శానిటరి ఇన్‌స్పెక్టర్



మఠంపల్లి : బక్కమంతులగూడెంలో మొక్కలు పంపిణీ చేస్తున్న పంచాయతీ, ఉపాధి సిబ్బంది

హుజూర్‌నగర్ : మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వీడీఎస్ ప్రసాద్, మున్సిపల్ శానిటరి ఇన్‌స్పెక్టర్ వి.అశోక్ అన్నారు. సోమవారం పట్టణంలోని జూనియర్ కాలేజీలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ గుర్రం నాగరాజు, సీనియర్ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ మొక్కలు పంపిణీ

మఠంపల్లి : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి మౌనిక కోరారు. వనమహోత్సవంలో భాగంగా సోమవారం బక్కమంతులగూడెం, త్రివేణినగర్, ఎర్రగట్టు ప్రాంతాల్లో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఫ్ఏ వెంకటమ్మ, పంచాయతీ, ఉపాధి సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

నడిగూడెం : ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మన్నెం సోమయ్య కోరారు. వన మహోత్సవం సందర్భంగా సోమవారం నడిగూడెంలోని కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పిచ్చిరెడ్డి, శ్రీధర్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



మఠంపల్లిలో మాజీ జెడ్పీటీసీ జగన్ దంపతులను సన్మానిస్తున్న నరసంహారెడ్డి, తదితరులు

నేరేడుచర్ల : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలేసి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తుందని బీఆర్ఎస్ హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఒంటెద్దు నర్సింహారెడ్డి ఆరోపించారు. సోమవారం నేరేడుచర్లలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇతర పార్టీల నుంచి వచ్చే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను చేర్చుకోవడమే సీఎం రేవంత్‌రెడ్డి ఎజెండాగా పెట్టుకున్నారన్నారు. పార్టీ మారిన వారి సభ్యత్వం కోల్పోయే విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పార్లమెంటులో బిల్లు చేస్తామని ఎన్నికల ప్రచార సభల్లో ప్రకటించిన రాహుల్‌గాంధీ రాజ్యాంగ స్ఫూరిని తెలంగాణలో ఎందుకు పాటించడం లేదని ప్రశ్నించారు. రైతులు, వ్యవసాయమే ప్రాధాన్యతగా పరిపాలించింది కేవలం కేసీఆర్ మాత్రమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ 7 నెలల పాలనలో ఏడు కుంభకోణాలకు పాల్పడిందని, పౌర సరఫరాల శాఖలో వెయ్యి కోట్ల కుంభకోణం జరిగినట్లు భావిస్తున్నామన్నారు. ఈ కుంభకోణంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదన్నారు. నియోజకవర్గంలో రేషన్ బియ్యం దందా నడిపిస్తున్నది కాంగ్రెస్ పార్టీ నాయకులేనని ఆరోపించారు. ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెద్ద సైదులు, మాజీ ఎంపీపీలు చెన్నబోయిన సైదులు, లకుమళ్ల జ్యోతి, మున్సిపల్ మాజీ చైర్మన్ చందమళ్ల జయబాబు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ గుర్రం మార్కెండేయ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నవీన్‌కుమార్, చిట్యాల శ్రీను, లకుమళ్ల రవీందర్, రాములు, నాగార్జున తదితరులు ఉన్నారు.

హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్

గరిడేపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక తుంగలో తొక్కిందని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్యాస్, ఉచిత కరెంట్ విషయంలో ప్రభుత్వం ప్రజల్ని గందరగోళానికి గురిచేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, శ్రీహరి, వెంకట్, రాములు, నాగేశ్వరరావు, వీరయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, వినోద్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రాజీనామా చేయాలి

హుజూర్‌నగర్ : బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన వారు రాజీనామా చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, నాయకులు బెల్లంకొండ అమర్, కేఎల్ఎన్‌రెడ్డి, కడియం వెంకట్‌రెడ్డి, ముల్కలపల్లి రాంబాబు, పచ్చిపాల ఉపేందర్, అలీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులకు సన్మానం

మఠంపల్లి : మండల కేంద్రం సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన తాజా మాజీ ప్రజాప్రతినిధులను సోమవారం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, గ్రంథాలయ కమిటీ చైర్మన్ భద్రంరాజు వెంకటరామారావు, మాజీ జెడ్పీటీసీ జగన్‌నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహరాజు, మాజీ ఉపసర్పంచ్ జాలకిరణ్‌యాదవ్, హఫీజ్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూమిని అన్యమతస్తులకు కేటాయించొద్దు

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఫణిగిరి గట్టు ప్రాంతంలో నిర్మిస్తున్న ఇళ్ల వద్ద దేవాలయ భూమిని అన్యమతస్తుల శ్మశాన వాటికకు కేటాయించవద్దని బీజేపీ హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ అంబ్ల నరేష్ అన్నారు. ఈమేరకు సోమవారం హుజూర్‌నగర్‌లో ఆర్డీఓ శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయ భూమిని అన్యమతస్తులకు కేటాయించడం హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనన్నారు. శ్మశాన వాటిక నిర్మాణ పనులు నిలిపివేయకపోతే హిందువులను పెద్ద సంఖ్యలో సమీకరించి న్యాయబద్ధంగా పోరాడుతామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుందూరు కోటిరెడ్డి, సముద్రాల సంతోష్ కొండా హరీష్, గుండా గోపి, పరందామయ్య, రాంబాబు, ఉమామహేశ్వరరావు, బల్వాన్ సింగ్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

నడిగూడెం : మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని నడిగూడెం ఎస్ఐ జి. అజయ్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ షేక్.షరీఫ్, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.